సాక్షి అన్నమయ్య జిల్లా

శనివారం । 20 । మే । 2023



వంకను ఆక్రమించి ఇంటి నిర్మాణం

శెట్టిగుంటలో వంక మధ్యలో టీడీపీకి చెందిన తిమ్మాపురం సుబ్రమణ్యం అనే వ్యక్తి ఇంటి నిర్మాణం చేపడుతున్నాడు. -10లో..



వృద్ధ దంపతుల బలవన్మరణం

జీవిత చరమాంకంలో ఉన్న వృద్ధ దంపతులు, పురుగుల మందుతాగి బలవన్మరణానికి పాల్పడ్డారు. -10లో..

మదనపల్లె : టమాటా ధరలు (10 కిలోలు)

	కనిష్టం	గరిష్టం
మొదటిరకం	రూ.100	రూ.132
రెండోరకం	రూ.66	రూ.98



మార్కెట్‌కు వచ్చిన మొత్తం సరుకు : 950 మెట్రిక్ టన్నులు

పట్టుగూళ్ల ధరలు (రూ.లో)

రకం	కనిష్టం	గరిష్టం
బైవోల్టిన్	335	445
సీబీ	-	-



మార్కెట్‌కు వచ్చిన పట్టుగూళ్లు: 670.84 కిలోలు

న్యూస్‌రీల్

రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్‌గా అబ్దుల్ కలీమ్



ఎమ్మెల్యే చింతల చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకుంటున్న అబ్దుల్ కలీమ్

వాల్మీకిపురం: రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్‌గా వాల్మీకిపురం పట్టణం నాయక్‌వీధికి చెందిన అబ్దుల్ కలీమ్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి తెలిపారు. మైనార్టీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఏఎండీ ఇంతియాజ్ జారీ చేసిన ఉత్తర్వులను శుక్రవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా అందుకున్నారు. తన నియామకానికి సహకరించిన ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఏపీ ఎండీసీ డైరెక్టర్ హరీష్ రెడ్డి, మైనార్టీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఇంతియాజ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఉర్దూ అకాడమి ద్వారా విద్యార్థులు, యువతకు కంప్యూటర్ కోర్సులలో ఉచిత శిక్షణ, తదితర కార్యక్రమాలను విస్తృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో మహమ్మద్‌ఖాన్, ఫయాజ్, మౌలానా, సాధిక్, సమీ పాల్గొన్నారు.

వడ దెబ్బతో వృద్ధుడు మృతి

సిద్దవటం: మండలంలోని పెద్దపల్లె గ్రామ పంచాయతీ మిట్టపల్లె గ్రామానికి చెందిన దాదినేని చిన్నయ్య(65) అనే వృద్ధుడు శుక్రవారం వడదెబ్బకు గురై మృతి చెందాడు. స్థానికుల కథనం మేరకు గురువారం నుంచి తలనొప్పితో బాధపడుతున్నాడు, దీనికి తోడు ఎండలు మండి పోవడంతో వడగాలులకు అనారోగ్యానికి గురయ్యాడు. శుక్రవారం సాయంత్రం ఇంటి వద్దనే మృతి చెందాడని తెలిపారు. చిన్నయ్యకు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వారికి వివాహాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న పెద్దపల్లె సర్పంచ్ కుమారుడు తుర్రా ప్రతాప్, ఉప సర్పంచ్ భర్త నాగం నరసింహారెడ్డి చిన్నయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వలంటీర్ల సేవలు అమోఘం

- మరింత బాధ్యతగా పనిచేయాలి
- జిల్లా కలెక్టర్ గిరీషా, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి



వలంటీర్‌కు ప్రశంసాపత్రాన్ని అందజేసి సత్కరిస్తున్న జిల్లా కలెక్టర్ గిరీషా, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి తదితరులు

రాయచోటి : ప్రభుత్వ ఆశయ సాధనకు.. గ్రామ స్వరాజ్య స్థాపనలో వలంటీర్ల సేవలు అమోఘమని జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్, రాష్ట్ర శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్ స్పందన హాలులో ప్రభుత్వం మూడో ఏడాది వరుసగా చేపట్టిన 'వలంటీర్లకు వందనం కార్యక్రమం'పై విజయవాడ నుంచి వర్చువల్ విధానంలో ప్రసారమైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్, రాష్ట్ర శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త గడికోట శ్రీకాంత్‌రెడ్డి, మునిసిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషా, వైస్ చైర్మన్ ఫయాజుర్‌రెహమాన్, డీఆర్‌ఓ సత్యనారాయణ, అధికారులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ నేడు పురస్కారాలు అందుకున్న వలంటీర్లకు అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. మీరంతా మరింత బాధ్యతగా ప్రజలకు సేవలు అందించాలన్నారు. ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలను చేరవేస్తున్న వలంటీర్ల సేవలు వెలకట్టలేనివన్నారు. అదే ప్రామాణికంగా ప్రతి పేదవారికి పథకాలు అందేలా కృషి చేయాలన్నారు. విధి నిర్వహణలో ఓపికతో, బాధ్యతగా పనిచేయాలన్నారు. రాష్ట్ర శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త గడికోట శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ వరుసగా మూడో ఏడాది ప్రభుత్వం నిర్వహిస్తున్న వలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మీ చెంతన ఉండటం, మీతో పాటు గడప గడపకు తిరుగుతున్నపుడు వలంటీర్లు చేసే సేవలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చెప్పినట్లు ప్రభుత్వం ద్వారా పేదవారికి చేసే మంచి కార్యక్రమాలను బాధ్యతగా చేయాలన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలని సూచించారు. అనంతరం ఉత్తమ సేవలందించిన గ్రామ వార్డు సచివాలయ వాలంటీర్లకు సేవా మిత్రా, సేవారత్న, సేవా వజ్ర నగదు పురస్కారాలను ముఖ్య అతిథులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈఓ రమణారెడ్డి, మునిసిపల్ కమిషనర్ గంగాప్రసాద్, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు .

జిల్లాలో పనిచేస్తున్న
- గ్రామ వార్డు వలంటీర్లు: 8378
- సేవా వజ్ర పురస్కారం పొందినవారు : 26 మంది
- సేవారత్న పొందిన వారు : 171 మంది
- సేవామిత్ర పొందిన వారు : 7778 మంది

ప్రజా సేవలో ఉండటం గర్వంగా ఉంది



ప్రజలందరికీ మంచి జరగాలనే ఆశయంతో గ్రామ సచివాలయ వ్యవస్థను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేశారు. వలంటీర్లుగా మమ్మల్ని నియామకం చేసి ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని అందించిన ముఖ్యమంత్రికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. ప్రజా సేవలో జగనన్న సైనికురాలిగా నేను ఉండటం ఈ రోజు సేవా వజ్ర నగదు పురస్కారం అందుకోవడం ఎంతో గర్వంగా ఉంది. – ఎం.పద్మజ, రాయచోటి మండలం అబ్బవరం సచివాలయం

వలంటీరుగా గౌరవం కల్పించింది ముఖ్యమంత్రే



జగనన్న సంక్షేమ క్యాలెండర్‌ను అనుసరించి ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్లను అవ్వాతాతలకు అందించడంతో పాటు వివిధ సంక్షేమ పథకాలపై వారికి అవగాహన కల్పిస్తున్నాం. పెన్షన్లను అందజేసినపుడు అవ్వాతాతలు చూపించే ప్రేమ, ఆప్యాయతలు మరువలేనివి. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో వలంటీర్లుగా సమాజంలో మాకు ఒక గౌరవం కల్పించిన ముఖ్యమంత్రి జగనన్నకు సెల్యూట్ చేస్తున్నాము. – కె.మలీనా, రామాపురం సచివాలయం, సేవారత్న నగదు పురస్కార గ్రహీత

ప్రభుత్వ ఆశయ సాధనకు కృషి చేస్తాం



చదువుకున్న నిరుద్యోగ యువతకు గ్రామంలో స్వచ్ఛందంగా, నిస్వార్థంగా సేవ అందించే భాగ్యాన్ని సీఎం ప్రసాదించారు. దేశంలోనే సచివాలయ వ్యవస్థకు మంచి పేరు రావడం మాకు గర్వంగా ఉంది. అర్హత ఉన్న ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందించడంలో ప్రభుత్వానికి సహకారం అందిస్తూ.. జగనన్న సైనికుడిగా ప్రభుత్వ ఆశయానికి, ఉద్దేశాలకు అనుగుణంగా విధి నిర్వహణ చేస్తాం. – సయ్యద్ రఫీవుల్లా, వాల్మీకివీధి సచివాలయం, సేవామిత్ర పురస్కార గ్రహీత

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్




ఇంజినీరింగ్ శాఖల అధికారులతో సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్

రాయచోటి: అన్నమయ్య జిల్లా పరిధిలో ప్రభుత్వ ఇంజినీరింగ్ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్‌లో వివిధశాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పూర్వపు జిల్లాలైన కడప ,చిత్తూరులలో ఆయా ఇంజినీరింగ్ శాఖ ద్వారా అన్నమయ్య జిల్లా పరిధిలో చేపట్టిన పనుల్లో పరిసరాల పరిమితిలో లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బీ పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్, ఇరిగేషన్ శాఖల ద్వారా జిల్లా పరిధిలో ప్రతిపాదించిన పనులు, అనుమతులు మంజూరైన, పూర్తి చేసిన, పెండింగ్ పనులపై ఆయా శాఖల అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి సమావేశం నిర్వహించేలోగా వంద శాతం బిల్స్ అప్‌లోడ్ చేయాలని అధికారులకు సూచించారు.

- జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణాలకు సేకరించిన భూములకు సంబంధించి నిర్వాసితులకు పరిహారం త్వరితగతిన చెల్లించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రాయచోటి–వేంపల్లి ఎన్‌హెచ్–440 కొరకు 50 ఎకరాలు, ములకలచెరువు–మదనపల్లి ఎన్‌హెచ్–42కు 45 ఎకరాలు భూసేకరణ జరగాల్సి ఉందన్నారు. ఈ మేరకు సేకరించిన భూములకు సంబంధించి నిర్వాసితులకు ఈ నెలాఖరులోగా పరిహారాన్ని చెల్లించాలన్నారు. ఎన్‌హెచ్–440, ఎన్‌హెచ్–42లలో ఎంత భూసేకరణ జరిగింది తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించి తగు దిశానిర్దేశం చేశారు.
- నాడు–నేడు పనులను శరవేగంగా చేపట్టాలని విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శుక్రవారం విద్యాశాఖ అధికారులు, హెడ్మాస్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మనబడి, నాడు–నేడు కింద జిల్లాలో చేపడుతున్న పనులను ఎంపీడీఓలు, ఎంఈఓలు పర్యవేక్షణ చేయాలన్నారు. వచ్చే వారానికి 15 లక్షల నుంచి 20 లక్షలు ఖర్చు పెట్టాలన్నారు.
- జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని విద్యాశాఖ అధికారులు విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకుని పదో తరగతి, ఇంటర్మీడియట్, పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను 'జగనన్న ఆణిముత్యాలు' పేరిట సత్కరించాలన్నారు. ఈ అవార్డుల వేడుకను నియోజకవర్గం, జిల్లా స్థాయిలో నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.

ఫల రాజసం

- తలపుల నుంచి ఇతర రాష్ట్రాలకు మామిడి ఎగుమతి
- సహకార సంఘాలతో దళారీ వ్యవస్థకు చెక్
- రూ.7.80 కోట్లతో జిల్లాలో 52 కలెక్షన్ సెంటర్లు



మామిడిని గ్రేడింగ్ చేస్తున్న దృశ్యం



ఎగుమతికి సిద్ధంగా ఉన్న మామిడి కాయలు

పీలేరురూరల్ : అన్నమయ్య జిల్లా పీలేరు మండలంలోని తలపుల నుంచి ఇతర రాష్ట్రాలకు జోరుగా మామిడి ఎగుమతి జరుగుతోంది. రైతు సహకారం సంఘాలతో దళారీ వ్యవస్థకు చెక్ పెట్టి సంఘం ద్వారా రైతుల నుంచి మామిడి కొనుగోలు చేసి గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తరాఖాండ్, డెహరాడూన్, జార్ఖండ్ రాష్ట్రాలకు నాణ్యమైన మామిడి ఎగుమతి చేస్తున్నారు. ఈ ఏడాది 3 వేల టన్నులు లక్ష్యంగా పెట్టుకున్నట్లు శ్రీ అన్నమయ్య రైతు సహకార సంఘం నిర్వాహకులు తెలిపారు. బెనీసా రకం టన్ను రూ. 30 వేలు, ఖాదర్ టన్ను రూ.40 వేలు, తోతాపూరి కలర్ రకం టన్ను రూ. 20 వేలు, తోతాపురం జ్యూస్ రకం రూ.19 వేలు చొప్పున ధర పలుకుతోంది. దీంతో రైతులకు గిట్టుబాటు లభిస్తోంది.

సహకార సంఘాలతో బహుళ ప్రయోజనాలు...

మామిడి రైతులను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం రైతు సహకార సంఘాలను ప్రోత్సహిస్తోంది. వీటికి పలు రాయితీలు ఇస్తుండడంతో మామిడి రైతులు అభివృద్ధి చెందుతున్నారు. ఈ క్రమంలో పీలేరు ఉద్యాన శాఖ పరిధిలో ఐదేళ్ల క్రితం మూడు సహకార సంఘాలు ఏర్పడ్డాయి. వీటిలో పీలేరు మండలం తలపులలో శ్రీ అన్నమయ్య రైతు సహకార సంఘం 15 మంది సభ్యులతో ప్రారంభమైంది. పీలేరు తోపాటు రొంపిచెర్ల, కేవీపల్లె, యర్రావారిపాళెం మండలాల్లోనూ అభివృద్ధి చెంది ప్రస్తుతం 750 సభ్యులను కలిగి ఉంది. ఉద్యానశాఖ అధికారుల సూచనలతో మంచి దిగుబడి, నాణ్యత పెంచడం తోపాటు మామిడికి మధ్యవర్తులు, వ్యాపారుల మోసాలకు తావు లేకుండా గిట్టుబాటు ధరతో సరైన మార్కెటింగ్ కల్పించుకున్నారు. రైతులను ప్రోత్సహిస్తూ సహకార సంఘాలకు ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు ప్రభుత్వం 75 శాతం రాయితీతో ఇస్తోంది. తలపులలోని అన్నమయ్యయ రైతు సహకార సంఘం ఏపీఐఎల్ఐపీ–2 ప్రాజెక్టులో గుర్తింపు పొందడంతో ఈ ప్రాజెక్టు ద్వారా గత ఏడాది రైతులకు నీటిలో కరిగే ఎరువులు రాయితీతో సరఫరా చేశారు. అలాగే ఈ ఏడాది ఒక్కో రైతుకు హెక్టారుకు రూ. 24 వేలు యూనిట్ వ్యయం కింద ఎరువులు ఇవ్వనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇందుకుగానూ ప్రభుత్వం రాయితీ పోనూ కేవలం రూ. 6 వేలు రైతు చెల్లిస్తే సరిపోతుంది. ఈ పథకం కింద 245 మంది రైతులు లబ్ధి పొందుతున్నారు. దీంతో రైతులకు రూ. 45.72 లక్షలు ప్రయోజనం చేకూరినట్లైంది. అలాగే ఒక్కో రైతుకు 5 బస్తాలు యూరియా, 2 బస్తాల పోటాష్ తోపాటు బోరాన్, జింక్ సల్ఫేట్ మొత్తం 5 రకాల ఎరువులు రాయితీతో ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు.

రూ. 14 కోట్లతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్

పీలేరు మండలంలోని తలపులలో అన్నమయ్య, సిద్ధేశ్వర రైతు సంఘాలకు రూ. 14 కోట్లతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ మంజూరైంది. స్థానికంగానే మామిడి గుజ్జు పరిశ్రమ ఏర్పాటు కానుంది. మామిడి రైతుల ఆర్థికాభివృద్ధి తోపాటు, స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి లభించనుంది. అలాగే జిల్లాలో 7.80 కోట్లతో 52 కలెక్షన్ సెంటర్లు మంజూరు కాగా 15 నిర్మాణ పనులు పూర్తి కాగా, మిగిలినవి వివిధ నిర్మాణ దశల్లో ఉన్నట్లు తెలిపారు. ఇందులో రూ. 45 లక్షలతో అన్నమయ్య రైతు సహకార సంఘానికి మూడు కలెక్షన్ సెంటర్లు మంజూరైనట్లు అధికారులు తెలిపారు.

మామిడి రైతులకు ప్రభుత్వం చేయూత



మామిడి రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటోంది. మార్కెటింగ్‌లో దళారీ వ్యవస్థ లేకుండా పంటకు సరైన గిట్టుబాటు ధర కల్పించడానికే సహకార సంఘాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. తద్వారా రైతులు ప్రభుత్వం నుంచి రాయితీలు పొందడం తోపాటు వారి పంటను వారే మార్కెటింగ్ చేసుకునే వెసులుబాటు లభించింది. మరోవైపు స్థానికంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు కానుండడంతో రైతులకు, నిరుద్యోగులకు ఉపయోగకరంగా ఉంటుంది.
– చింతల రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే, పీలేరు

నాణ్యమైన దిగుబడి సాధించాలి...



రైతులు మామిడి సాగులో రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులు వాడి నాణ్యమైన పంట దిగుబడి సాధించాలి. మంచి యాజమాన్య పద్ధతులు పాటించాలి. సాధారణంగా రైతులకు 50 శాతం రాయితీ లభిస్తుండగా, సహకారం సంఘాలకు 75 శాతం రాయితీ ప్రభుత్వం ఇస్తోంది. కోల్డ్ హౌస్, కలెక్షన్ సెంటర్లు, ఇంటిగ్రేటెడ్ ప్యాక్ హౌస్, కాయల సరఫరాకు వ్యాన్లు ఏర్పాటు చేసుకోవడానికి ఒక్కో సంఘానికి రూ. కోటి వరకు ప్రభుత్వం ఇస్తుంది. ఇందులో 75 శాతం రాయితీ లభిస్తుంది. – రవిచంద్రబాబు, జిల్లా ఉద్యానశాఖ అధికారి

సంఘాలతో అభివృద్ధి సాధించాం



గతంలో మామిడి పంటను విక్రయించాలంటే ఇబ్బందు లు ఎదురయ్యేవి. దళారులు సొమ్ము చేసుకునేవారు. రైతు లు నష్టాలు చవిచూసేవారు. అయితే తాము సహకార సంఘం ఏర్పాటు చేసుకోవడంతో మా తలరాతలు మారిపోయాయి. ప్రభుత్వం నుంచి రాయితీలు లభిస్తుండడం, అధికారులు సూచనలు, సహకారాలు ఇవ్వడంతో ఇబ్బందులు తొలగిపోయాయి. రెండేళ్లుగా మా పంటను మేమే విక్రయించుకుంటున్నాం. ఈ ఏడాది మా సంఘం ద్వారా 3 వేల టన్నులు ఇతర రాష్ట్రాలకు సరఫరా చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం. – జయ్యబ్బనాయుడు, అన్నమయ్య రైతు సహకార సంఘం అధ్యక్షులు

మెరుగైన వైద్యసేవలందించాలి

కలికిరి: గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యసేవలందివ్వాలని డీఎంహెచ్ఓ కొండయ్య పేర్కొన్నారు.మండలంలోని కొర్నమిట్టపల్లిలో జరుగుతున్న 104 సేవలను శుక్రువారం ఆయన తనిఖీ చేశారు. ఎన్‌సీడీసీడీ సర్వే రికార్డులను పరిశీలించారు. మహిళలకు పోస్ట్‌నెటల్ చెకప్స్ వివరాలు పరిశీలించారు.మేడికుర్తి పీహెచ్‌సీ వైద్యాధికారి చిన్నరెడ్డెప్ప, ఎంఎల్‌హెచ్‌పీ నాగవేణి, ఏఎన్ఎం పుష్పలత పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు జరగాలి

కలకడ : జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఉత్తమ వైద్యసేవలు అందించాలని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి కొండయ్య పేర్కొన్నారు. శుక్రవారం కలకడ పీహెచ్‌సీని పరిశీలించారు. కె.బాటవారిపల్లెలో డ్రై డే పాటించే విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి ప్రసవం ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరిగేవిధంగా చూడాలన్నారు. గ్రామాల్లో దోమల నివారణకు జాగ్రత్తలుతీసుకోవాలని, నీటిలో లార్వా వృధ చెందకుండా చూడాలని చెప్పారు. జిల్లా మలేరియ అధికారి వేణుగోపాల్, జిల్లా హెల్త్ ఎడ్యు కేటర్ బలరామరాజు, కలకడ పీహెచ్‌సీ వైద్యాధికారి మల్లికార్జున, యంపీహెచ్ఈఓ వెంకటేశు, వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో విత్తన కాయలు అందించండి

లక్కిరెడ్డిపల్లి: ఈ ఖరీఫ్‌కు సంబంధించి రైతులకు సకాలంలో విత్తన కాయలు అందించాలని అగ్రికల్చర్ జేడీ ఉమా మహేశ్వరి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కోనంపేట, బి ఎర్రగుడి, దప్పేపల్లి పర్వతరెడ్డి గారిపల్లి గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలను(ఆర్‌బీకే) ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రికార్డులను, విత్తన కాయల క్వాలిటీని పరిశీలించారు. ఖరీఫ్ సాగుకు సరిపడే విత్తనాలు అందించామని, ఆర్‌బీకేలలో పనిచేస్తున్న సిబ్బంది రైతులకు సక్రమంగా అందించాలన్నారు. అక్రమాలకు పాల్పడినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పాసుపుస్తకం ఉన్న ప్రతి రైతుకు ఎరువులతోపాటు ఇతర విత్తనాలు అందించాలన్నారు.

ఫ్రూట్ కవర్ల వాడకంతో తెగుళ్ల నివారణ

నిమ్మనపల్లి: ఫ్రూట్ కవర్ల వాడకంతో మామిడి సాగులో తెగుళ్ల నివారణ సాధ్యమవుతుందని కలికిరి కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే) శాస్త్రవేత్త వై.పీరూసాహెబ్ అన్నారు. శుక్రవారం వెంగంవారిపల్లె గ్రామంలో రైతు నరసింహులు గుప్తకు చెందిన మామిడి తోటలో దిగుబడులను జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ సహాయ సంచాలకులు (ఏడీఏ) ఎం వీ.శ్రీకాంత్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మామిడి తోటల సాగులో పండు ఈగ నివారణకు యాజమాన్య పద్ధతులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, ఫ్రూట్‌కవర్ల వినియోగంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ఫ్రూట్‌కవర్ల వినియోగం ద్వారా మామిడి పంటల్లో అధిక దిగుబడి సాధించవచ్చని రైతు నరసింహులు గుప్త అన్నారు.కార్యక్రమంలో వెంగంవారిపల్లె హార్టికల్చర్ సహాయ అధికారి జయకృష్ణవేణి, రైతులు పాల్గొన్నారు.

TOYOTA

TOYOTA IS LOOKING FOR NEW PRO SERVICE PARTNER AT MADANAPALLE IN ANNAMAYYA DISTRICT



Being with us is Awesome

HOW TO APPLY

Visit **www.toyotabharat.com** ➢ **More** ➢ **Become a dealer** or visit **https://www.toyotabharat.com/become-dealer/** Download the Pro-Service application form. Fill the application form and send back to us within 7 days of the publication of this advertisement, to **toyotaproservice@toyota-kirloskar.co.in**

వృద్ధ దంపతుల బలవన్మరణం

- తంబళ్లపల్లె పోలీసుల వేధింపులే కారణం
- సోదరుల మధ్య ఆస్తితగాదాలు
- అవమానభారంతో తనువు చాలించిన వైనం




జిల్లా ఆసుపత్రిలో విగత జీవులుగా పడివున్న వృద్ధ దంపతులు

మదనపల్లె : జీవిత చరమాంకంలోఉన్న వృద్ధ దంపతులు, జీవితమంతా కష్టనష్టాలను ఎదుర్కొన్న ధైర్యం వారిలో సడలిపోయింది. ఆస్తివివాదాలు, అనారోగ్యం, అవమానభారం ఆ దంపతులను కుంగదీసింది. వారు ఎదుర్కొంటున్న పోలీసుల వేధింపులు, పరిస్థితులు, సమస్యలు, అప్పులపై వారి ఆలోచనా ధోరణి జీవితాన్ని చాలించాలన్న నిర్ణయం వైపుగా తీసుకెళ్లింది. ఫలితంగా ప్రశాంతంగా జీవించాల్సిన ముసలితనంలో వృద్ధ దంపతులు పురుగుల మందుతాగి బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈ విషాదకర సంఘటన మదనపల్లె పట్టణంలో గురువారం అర్ధరాత్రి జరిగింది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన మేరకు వివరాలు.. తంబళ్లపల్లె మండలం గుండ్లపల్లె పంచాయతీ మొరుసుపల్లె బురుజుకు చెందిన గుట్టపాళ్యం పెద్ద నరసింహులు నాయుడు, చిన్న నరసింహులు నాయుడు, అప్పల నాయుడు ముగ్గురు అన్నదమ్ముళ్లు. పెద్ద నరసింహులు నాయుడు (70)కు భార్య జి.వెంకటసుబ్బమ్మ(64), కుమారులు వెంకటరమణ, గోపిప్రసాద్, కుమార్తె లలితలు ఉన్నారు. అప్పలనాయుడు గతంలో మదనపల్లె మండలం సీటీఎం స్పిన్నింగ్‌మిల్ కార్మికుడిగా పని చేస్తూ స్థానికంగా స్థిరపడ్డాడు. పెద్ద నరసింహులు నాయుడు, చిన్ననరసింహులునాయుడులు స్వగ్రామంలోనే వ్యవసాయం చేస్తూ జీవించేవాడు. ఈ నేపథ్యంలో పెద్ద కుమారుడు వెంకటరమణ బెంగళూరులో పని చేస్తుండగా, చిన్న కుమారుడు గోపీప్రసాద్ చేనేత కార్మికుడిగా స్థానికంగా పనిచేస్తున్నారు. దీంతో కొంతకాలం క్రితం పెద్ద నరసింహులునాయుడు భార్య వెంకటసుబ్బమ్మతో కలిసి మదనపల్లె పట్టణం అనపగుట్టకు వచ్చి స్థిరపడ్డారు. స్థానికంగా ఓ చిన్నపాటి దుకాణం నిర్వహిస్తున్నారు. కాగా అన్నదమ్ములు ముగ్గురికి తండ్రి వారసత్వ ఆస్తిలో భాగంగా ఒకొక్కరికి 1.29 ఎకరాల భూమిని వాటాల రూపంలో భాగపరిష్కారాలు చేసుకున్నారు. అయితే అప్పలనాయుడు స్థానికంగా లేకపోవడంతో అతనికి చెందిన 1.29 ఎకరాల భూమిని పెద్దనరసింహులునాయుడు తన పేరుపై భూమి హక్కులు పొందాడు. తర్వాత సీటీఎం మిల్లు మూతపడటంతో అప్పలనాయుడు స్వగ్రామానికి వచ్చి వ్యవసాయం చేసుకుని జీవించాలని భావించాడు. అందులో భాగంగా తనకు రావాల్సిన భూమిని తన పేరుపై మార్చాల్సిందిగా అన్న పెద్ద నరసింహులు నాయుడును కోరాడు. ఈ వివాదం గత కొన్నేళ్లుగా అన్నదమ్ముళ్ల నడుస్తోంది. తమ్ముడి పేరుపై భూమి హక్కులు బదలాయించేందుకు కాలయాపన చేయడం, తమ్ముడి వద్ద నుంచి కొంత నగదు తీసుకోవడం, పెద్ద నరసింహులునాయుడు కుమారులు ఆస్తి బదలాయింపునకు ఒప్పుకోకపోవడంతో సమస్య జఠిలమై కాలయాపన జరిగింది. దీంతో చేసేది లేక అప్పలనాయుడు ఈ నెల 17వ తేదీన అన్న తనకు చేసిన అన్యాయంపై తంబళ్లపల్లె పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. తంబళ్లపల్లె పోలీసులు పెద్ద నరసింహులునాయుడుకు ఫోన్ చేసి సమస్య పరిష్కరించుకోవాలని, స్టేషన్‌కు రావాలని పిలిచారు. తన భార్య వెంకటసుబ్బమ్మకు ఆరోగ్యం బాగోలేదని తాను తర్వాత వస్తానని చెప్పాడు. పిలిచిన వెంటనే వెళ్లలేదని పోలీసులు మరోసారి ఫోన్ చేసి అసభ్యకర పదజాలంతో దూషించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసుల వేధింపులు, అసభ్య ప్రవర్తన, ఇంటిలో గొడవలు, సోదరుల మధ్య మనస్పర్థలు, కొడుకుల ఆవేశం, పోలీస్‌స్టేషన్‌లో కేసుతో నలుగురిలో అవమానం, స్టేషన్‌కు వెళితే కొడతారనే భయం, దంపతుల అనారోగ్యం వారిలో తీవ్ర వైరాగ్య పరిస్థితులను నింపింది. దీంతో ముసలితనంలో తమకు ఎందుకింత దీనస్థితి, ఈ జీవితం మనకు అవసరమా అన్నట్లు తీవ్ర ఆలోచనలో పడ్డారు. జరిగిన సంఘటనలు ఆలోచిస్తూ గుర్తుచేసుకుని బాధపడ్డారు. జీవితంపై విరక్తి చెంది జీవితాన్ని చాలించాలనే నిర్ణయానికి ఉమ్మడిగా వచ్చారు. అనుకున్న ప్రకారం ముందుగానే పురుగుల మందు తెచ్చిపెట్టుకున్నారు. చివరిసారిగా కన్నబిడ్డల ఇంటికి వెళ్లి అందరినీ పలకరించారు. భోజనాల అనంతరం రాత్రి తాము నివసిస్తున్న ఇంట్లోనే కూల్‌డ్రింక్‌లో పురుగుల మందు కలుపుకుని దంపతులు ఇద్దరూ తాగారు. వారు పురుగుల మందు తాగిన అనంతరం వాంతులు చేసుకోవడం గమనించిన స్థానికులు హుటాహుటిన 108 వాహనంలో స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు వెంకటసుబ్బమ్మ మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు నిర్ధారించారు. పెద్ద నరసింహులు నాయుడు ఆస్పత్రిలో చికిత్సలు పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, టూటౌన్ పోలీసులు వెంటనే ఆస్పత్రికి చేరుకున్నారు. పోలీసుల వేధింపులు, ఆస్తి గొడవల కారణంగానే తమ తల్లిదండ్రులు బలవన్మరణానికి పాల్పడినట్లు కుమారుడు గోపీప్రసాద్ తెలిపారు. టూటౌన్ సీఐ మురళీకృష్ణ, ఎస్‌ఐ లోకేష్‌రెడ్డి సంఘటన వివరాలను సేకరించారు. కుటుంబ సభ్యులను అడిగి ఆరా తీశారు. శుక్రవారం పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను కుటుంబ సభ్యులు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

క్లుప్తంగా

వ్యక్తిపై దాడి

కలికిరి : వాదులాడుకుంటుండగా చూసి నవ్వాడని ఓ వ్యక్తిపై దాడి చేసి గాయపరచిన సంఘటన గురువారం అర్ధరాత్రి కలికిరి పట్టణ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. పట్టణంలోని క్రాస్ రోడ్డు సమీపంలో ఇరువర్గాల వారు తగాదా పడుచుండగా బీడీ కాలనీకి చెందిన అజమతుల్లా చూసి నవ్వుతున్నట్లు అనుమానించిన చంద్రశేఖర్ రెడ్డి, హేమంత్ రెడ్డి, రెడ్డివెంకటవరప్రసాద్ అనే వ్యక్తులు వారి అనుచరులతో కలిసి దాడి చేశారు. తాను నవ్వలేదని చెప్పినా పట్టించుకోకుండా దాడి చేయడంతో పక్కనే ఉన్న ఇంటిలోకి వెళ్లినా ఇంట్లోకి వెళ్లి కొట్టారు. బాధితుని కేకలు విన్న స్థానికులు అతన్ని కాపాడి, స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం బాధితుడు అజమతుల్లా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఏఎస్‌ఐ మధుసూదనాచారి తెలిపారు.

రిమ్స్‌లో మెరుగైన వైద్య సేవలు

కడప అర్బన్ : కడప రిమ్స్‌లో రోగులకు మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నారని ఏపీ పంచాయితీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ అడ్వైజర్ పి. నాగార్జున రెడ్డి అన్నారు. శుక్రవారం కడపలోని రిమ్స్ వైద్యశాలలోని ఓపి, ఐపి విభాగాలను నాగార్జున రెడ్డి పరిశీలించారు. రోగులతో మాట్లాడారు. రిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావును ఆయన ఛాంబర్‌లో కలిశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. కడప రిమ్స్‌లోని ఆరోగ్య శ్రీవార్డు, సర్జికల్, మెడికల్ విభాగాల వార్డులను పరిశీలించామన్నారు. వైద్య సిబ్బంది పనితీరును, భోజన వసతులను అడిగి తెలుసుకున్నామన్నారు. ఆసుపత్రిలో సౌకర్యాలతో పాటు, ఖాళీగా వున్న పోస్టుల వివరాలను అడిగి తెలుసుకున్నామన్నారు.

పథకాలు ప్రజల వద్దకు తీసుకెళ్లండి



సీఎం జగన్‌ను కలిసిన ఎమ్మెల్యే కొరముట్ల, రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ అజయ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రభావతమ్మ తదితరులు

పెనగలూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి, రాజంపేట మాజీ ఎమ్మెల్యే కొండూరు ప్రభావతమ్మ, వ్యవసాయ సలహామండలి జిల్లా అధ్యక్షుడు పంజం సుకుమార్ రెడ్డి తదితరులు కలిశారు. పెనగలూరు మండల సమస్యలతోపాటు నియోజకవర్గంలోని పలు సమస్యలపై చర్చించినట్లు వారు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలని సూచించినట్లు వారు తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమమే మా అజెండా



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి

రాయచోటి: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా పాలనను సాగిస్తున్నారని శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాయచోటిలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడారు. మూడు పర్యాయాలు ముఖ్యమంత్రిగా కొనసాగిన చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్ టీడీపీ పాలనలో చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పుకోలేక రోడ్డెక్కి రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకు దిగజారారన్నారు. ఎన్నికల సమయం వస్తోంది గతంలో ఓడిపోయాం, ఇప్పుడు గెలిపించాలని టీడీపీ కోరడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు, కరోనా పరిస్థితుల్లోనూ మేడలు, బంగ్లాలలో దాక్కుని బయటకు రాకుండా ఉండి, ఇప్పుడు ఎన్నికలు వస్తున్నందున ఏమి ఉద్ధరించడానికి బయటకు వస్తున్నారని ఆయన ప్రశ్నించారు. అధికారం చేపట్టిన నాలుగేళ్ల కాలంలో 98శాతానికిపైగా ఎన్నికల హామీలను నెరవేర్చి దేశంలోనే ఆదర్శంగా ముఖ్యమంత్రి జగన్ నిలిచారని కొనియాడారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చామని, ప్రజలకు మంచి చేశామని చెప్పేందుకు ప్రజల దగ్గరికి ఎమ్మెల్యేలను సీఎం పంపిస్తున్నారన్నారు. వ్యక్తిగత దూషణలు, ఎల్లో మీడియా తప్పుడు రాతలతో టీడీపీ వారు రెచ్చిపోతున్నారేకానీ ప్రజా సమస్యలపై స్పందించడం లేదన్నారు. రామోజీరావు తన చిట్స్‌లో మోసాలు చేశారని, పదేపదే ఉండవల్లి అరుణ్ కుమార్ మాట్లాడుతుంటే, ఉండవల్లితో ఎందుకు ఈ విషయంపైన చర్చకు రావడం లేదని ప్రశ్నించారు. అలాగే వివేక హత్యకేసులో సంబంధం లేనివారిని అందులోకి లాగుతున్నారన్నారు. గతంలో సీబీఐని రాష్ట్రంలోకి రానివ్వనని చంద్రబాబు చెప్పిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. రెండుచోట్ల పోటీచేసినా ఎమ్మెల్యేగా గెలవని పవన్ కళ్యాణ్ సీఎం జగన్‌ను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎన్టీఆర్ చావుకు కారణమైన వారు శతజయంతి వేడుకలు జరుపుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబు అసమర్థత వల్లే రాష్ట్ర విభజన జరిగిందన్నారు. గతంలో చంద్రబాబు, కేసీఆర్‌లు పొత్తు పెట్టుకున్న విషయాన్ని శ్రీకాంత్ రెడ్డి గుర్తు చేశారు.

e-procurment tender notice
RAJAMPET MUNICIPALITY

S.No	'e'-Procurement Notice No.	Number of Works	Estimate Contract Value (In Lakhs)
1	14/GF/DEE/AE/2023-24 to 15/GF/DEE/AE/2023-24	2	9.39
	1) Bid document download start date	20-05-2023, 10.00 AM	
	2) Bid document download end date	03-06-2023, 3.00 PM	
	3) Last date of receipt of Tender	03-06-2023, 3.30 PM	

Furter details can be seen @ 'e' - Procurement Market Place in https://tender.apeprocurment.gov.in/, Contact No:9989051971
Commissioner, Rajampet Municipality

ఎక్కువ ఆదాయం వస్తుందంటూ మోసం

చిన్నమండెం : సైబర్ క్రైమ్ ఉచ్చులో పడి యువకుడు మోసపోయాడు. చిన్నమండెం మండలానికి చెందిన రవీంద్ర అనే యువకుడు టెలిగ్రామ్ అప్లికేషన్ ద్వారా పరిచయమైన అజ్ఞాత వ్యక్తి తక్కువ పెట్టుబడితో అత్యధిక రిటర్న్స్ సంపాదించవచ్చని నమ్మించగా, అతను సూచించిన విధంగా వేర్వేరు అకౌంట్లకు రూ.2.85 లక్షలు పంపించాడు. మోసపోతున్నానని విషయం గ్రహించిన రవీంద్ర తన డబ్బును వెనక్కి ఇవ్వమని కోరగా మరో రూ.3.45 లక్షలు డిపాజిట్ చేస్తే కానీ ఇప్పుడు కట్టిన డబ్బు తిరిగి రాదని ఆ అజ్ఞాత వ్యక్తి తెలియజేశాడన్నారు. అనంతరం విషయాన్ని చిన్నమండెం పోలీస్‌స్టేషన్‌లో తెలియజేయగా వారు సైబర్ క్రైమ్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు చిన్నమండెం ఎస్‌ఐ రమేష్‌బాబు తెలిపారు. సులువుగా ఆదాయం వస్తుందని ఆశతో సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడవద్దని ఎస్‌ఐ రమేష్‌బాబు సూచించారు.

వంకను ఆక్రమించి ఇంటి నిర్మాణం



వంకను ఆక్రమించిన టీడీపీ కార్యకర్త సుబ్రమణ్యం



వంక ఆక్రమణలో నిర్మాణం చేపట్టిన దృశ్యం

రైల్వేకోడూరు : మండలంలోని శెట్టిగుంటలో పురాతన కాలం నుంచి ఉన్న వంక మధ్యలోనే తెలుగుదేశం పార్టీకి చెందిన తిమ్మాపురం సుబ్రమణ్యం అనే వ్యక్తి శుక్రవారం నిర్మాణం చేపడుతున్నాడు. వివరాల్లోకి వెళితే.. శెట్టిగుంట హరిజనవాడ నుంచి ప్రధాన రహదారి వరకు 20 అడుగుల వెడల్పుతో వంక దాదాపు ఒక కిలో మీటరు వరకు ఉంటుంది. అయితే సుబ్రమణ్యం అనే వ్యక్తి సుమారు 10 లక్షలు విలువచేసే వంక పోరంబోకు స్థలంను ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపట్టాడు. ఉన్నతాధికారులు స్పందించి వంక ఆక్రమణను తొలగించి గ్రామాభివృద్ధికి సహకరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పనులను నాణ్యతగా చేపట్టాలి



పోలీస్ శిక్షణ కేంద్రం పనులను పరిశీలిస్తున్న జిల్లా అడిషనల్ ఎస్పీ రాజ్ కమల్

రామాపురం : అన్నమయ్య జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రం పనులను నాణ్యతగా చేపట్టాలని అధికారులకు అన్నమయ్య జిల్లా అడిషనల్ ఎస్పీ రాజ్ కమల్ అధికారులకు సూచించారు. మండలంలోని గువ్వలచెరువు పంచాయితీ ఘాట్ రోడ్డులోని శివాలయం వెనుక భాగమున ఏర్పాటు చేస్తున్న జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ స్థలాన్ని చదునుగా చేసి పోలీస్ శిక్షణ కేంద్రానికి అనుకూలంగా ఉండే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. స్థలం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు మండల అధికారులు ఉన్నారు.

వ్యక్తి దారుణ హత్య



హత్యకు గురైన మహ్మద్‌ఆలి

పీలేరు : పీలేరు పట్టణంలో వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వివరాలిలావున్నాయి. స్థానిక బాలాజీ టాకీస్ సమీపంలో ఉంటున్న మహ్మద్‌ఆలి (35) స్థానిక చిత్తూరు రోడ్డు మార్గంలో చికెన్ సెంటర్ నిర్వహించుకుంటూ జీవనం సాగించేవాడు. శుక్రవారం సాయంత్రం ఇంటిలో ఉండగా తలుపు తట్టి మాట్లాడాలని పిలిచారు. మహ్మద్‌ఆలి తలుపు తెరవగానే ఒక్కసారిగా దుండగుడు కత్తితో విచక్షణా రహితంగా పొడవడంతో గట్టిగా కేకలు వేశాడు. కుటుంబ సభ్యులు వచ్చేసరికి దుండగుడు పరారయ్యాడు. మహ్మద్‌ఆలిని హుటాహుటిన స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఎస్‌ఐ నరసింహుడు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. హత్యకు పాల్పడ్డ నిందితున్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. హత్యకు దారి తీసిన కారణాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

పిడుగుపాటుకు వ్యక్తి మృతి



మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

సంబేపల్లె: మండల పరిధిలోని దుద్యాల పంచాయతీ గుట్టమీదపల్లెకు చెందిన పల్లపు గంగిరెడ్డి (56) అనే వ్యక్తి పిడుగుపాటుకు మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు.. గుట్టమీదపల్లెకు చెందిన గంగిరెడ్డి ఆవులు మేపుతుండగా శుక్రవారం సాయంత్రం ఉరుములతో కూడిన వర్షం కురిసింది. గ్రామ సమీపంలోని చింతలకుంట బాయి సమీపంలోని చింతచెట్టు దగ్గర ఉన్న గంగిరెడ్డి, ఆవులపై ఒక్కసారిగా పిడుగుపడటంతో గంగిరెడ్డితోపాటు ఆవు అక్కడికక్కడే మృతి చెందారు. మృతునికి కుమారుడు, భార్య ఉన్నారు.

పంటల పరిశీలన



అరటి తోటను పరిశీలిస్తున్న వ్యవసాయ సలహా మండలి జిల్లా చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి

రైల్వేకోడూరు రూరల్: రైల్వేకోడూరు నియోజకవర్గంలో గురువారం మధ్యాహ్నం వీచిన గాలివానకు సుమారు 200 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. కొన్ని చోట్ల అరటి తోటలు పూర్తిగా నేలమట్టం అయ్యాయి. రైతుల నుంచి సమాచారం అందుకున్న వ్యవసాయ సలహా మండలి అన్నమయ్య జిల్లా చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి శుక్రవారం ఉద్యానశాఖాధికారి ఆషియా, వైఎస్సార్ సీపీ చిట్వేలి మండల ఉపాధ్యక్షుడు చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, నాయకులతో కలిసి దెబ్బతిన్న, పడిపోయిన తోటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్ట పడి పంటలు పండిస్తున్న రైతులకు ప్రకృతి వైపరీత్యాలు ఇలా దెబ్బతియ్యడం చాలా బాధాకరం అన్నారు. పంట దిగుబడులు చేతికి అందే సమయంలో ఇలా పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు నేతృత్వంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, రైతులకు నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తామన్నారు. చిట్వేలి మండలంలోని సిద్దారెడ్డిపల్లె, నాగవరం, సీఎం రాచపల్లె సచివాలయ పరిధిలో 60 ఎకరాలు, రైల్వేకోడూరు మండలంలోని అనంతరాజుపేట, ఓబనపల్లె, రెడ్డివారిపల్లె పరిధిలో 120 ఎకరాలు, ఓబులవారి పల్లె మండంలోని బొమ్మవరం పరిధిలో పది ఎకరాలకు పైగా అరటి తోటలు గాలివానకు దెబ్బతిన్నాయన్నారు. దెబ్బతిన్న తోటలకు వీలైనంత త్వరగా నష్టపరిహార అంచనాలు పూర్తి చేసి తనకు అందించాలని ఉద్యానశాఖాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చిట్వేలి మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రతాప్ రెడ్డి, వ్యవసాయ అధికారి శ్రీకర్, రైతు భరోసా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో దెబ్బతిన్న మామిడి చెట్లు



ఖాజీపల్లె వద్ద అగ్ని ప్రమాదంలో కాలిపోయిన మామిడి చెట్లు

సిద్దవటం : మండలంలోని టక్కోలి గ్రామ పంచాయతీ పరిధిలోని ఖాజీపల్లె ఎర్ర చెరువును ఆనుకొని ఉన్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సింగం నీలకంఠారెడ్డి అనే రైతుకు సంబంధించిన మామిడి వనంలో కంచె వెంబడి ఉన్న చెట్లు అగ్నికి కాలిపోయాయి. ముళ్ల కంప కంచెకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో కంచె కాలి మంటలు ఎగిసిపడి కంచెను ఆనుకొని ఉన్న మామిడి చెట్లు కాలిపోయాయి. దీంతో రూ. 2. 50 లక్షల నష్టం వాటిల్లిందని రైతు నీలకంఠారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక వీఆర్‌ఓ కేశవులు దెబ్బతిన్న మామిడి చెట్లను పరిశీలించి అగ్ని ప్రమాదంలో మామిడిచెట్లకు, కాయలకు జరిగిన నష్టాన్ని పరిశీలించి నివేదికను తయారు చేసి హార్టికల్చర్ అధికారులకు పంపుతామని అన్నారు.

రాజీకి వెళ్తామన్నా.. కేసు పెట్టారు

- వన్‌టౌన్ పోలీసుల తీరుకు వ్యతిరేకంగా ధర్నా
- నిందితులకు మద్దతుగా కుటుంబ సభ్యుల నిరసన
- బెంగళూరు బస్టాండులో స్తంభించిన ట్రాఫిక్



నిందితుల కుటుంబ సభ్యులతో చర్చిస్తున్న తాలూకా సీఐ సత్యనారాయణ

మదనపల్లె : కేసు వద్దు.. ఇరువర్గాల వారు రాజీకి వెళ్తామన్నా.. వన్‌టౌన్ పోలీసులు ఉద్దేశ్యపూర్వకంగా కేసు నమోదు చేసి, తమ వారిని రిమాండ్‌కు పంపారని, కిడ్నాప్ కేసులో నిందితులకు మద్దతుగా వారి కుటుంబ సభ్యులు శుక్రవారం రాత్రి మదనపల్లె పట్టణం బెంగళూరు బస్టాండులో అకస్మాత్తుగా పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. దీంతో అరగంటకు పైగా ట్రాఫిక్ ఆగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అటుగా వెళుతున్న తాలూకా సీఐ సత్యనారాయణ నిరసనకారులకు సర్దిచెప్పడంతో వివాదం సద్దుమనిగింది. వివరాలు... ఈ నెల 18వ తేదీ గురువారం తెల్లవారుజామున అప్పారావుతోటకు చెందిన సమీర్ అనే యువకుడు స్థానికంగా చిల్లర దుకాణం నడుపుతూ తనకు పరిచయస్తులైన కొందరికి అప్పు ఇచ్చాడు. అప్పు ఇవ్వాల్సిందిగా వారిని అడగగా, వారి మధ్య వివాదం ఏర్పడింది. దీంతో వారు ఈనెల 18వ తేదీ గురువారం తెల్లవారుజామున సమీర్‌ను బడేమకాన్ ప్రాంతానికి చెందిన అస్లాం (29), నాసిర్ (26), ముత్తు (26), బేగ్ (29) అనే యువకులు ఆటోలో కిడ్నాప్ చేసి తీసుకెళ్లారు. కొత్తపల్లె హంద్రీనీవాకాలువ వద్ద ఆపి సమీర్‌పై రాడ్డుతో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన నుంచి తప్పించుకున్న బాధితుడు సమీర్ వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే రోజున రాత్రి నలుగురి నిందితులపై సమీర్ ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. శుక్రవారం నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అరెస్ట్‌కు నిరసిస్తూ ఈ కేసులో నిందితులైన వారి కుటుంబ సభ్యులు మహిళలతో సహా శుక్రవారం రాత్రి 8.30 గంటలకు స్థానిక బెంగళూరు బస్టాండులో ఇందిరాగాంధీ విగ్రహం వద్ద, వన్‌టౌన్ పోలీసుల తీరుకు నిరసనగా ధర్నా చేపట్టారు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ధర్నా కారణంగా పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అటువైపుగా వచ్చిన తాలూకా సీఐ సత్యనారాయణ నిరసనకారులతో చర్చించారు. ఫిర్యాదుదారుడు, తమ వ్యక్తులు రాజీకి సిద్ధమైనా వన్‌టౌన్ పోలీసులు ఉద్దేశ్యపూర్వకంగా తమ వారిని నిందితులుగా అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారని వాపోయారు. తమకు న్యాయం చేసే వరకు ధర్నా విరమించేది లేదని తెగేసి చెప్పారు. దీంతో సీఐ వారితో చర్చించి వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ వద్దకు తీసుకెళ్లారు. నిరసన కారులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. దీంతో వివాదం సద్దుమనిగింది.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

ఉచిత శిక్షణతో ఉపాధి
DDUGKY పథకం ద్వారా జిల్లాలోని గ్రామీణ నిరుద్యోగ యువతకు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కోర్సులో 4 నెలలు, కంప్యూటర్ హార్డ్వేర్ కోర్సులో 3 నెలలు, ఉచిత శిక్షణ వసతితో కూడిన ఉపాధి కల్పించబడును. Nihar skill Education. సెల్: 9966448807, 7013665112. [C-784741]

MULTIMEDIA
ఉచిత శిక్షణ:Are you Looking for 100% Job? then Join Master Multimedia & Animation Govt. Quota. 20 Admissions Free + Free Laptop. Ameerpet. Ph : 8297407325. [H-781679]

PARAMEDICAL
B.Sc Nursing,BPT& Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395. [T-1427]

ఉచిత విద్య
శ్రేష్ఠ ఉచిత విద్య ప్రవేశ పరీక్ష స్టడీ మెటీరియల్: మన SC విద్యార్థులకై అన్ని సబ్జెక్ట్‌తో పాటు, 2022 పరీక్ష మోడల్ పేపర్ ఉన్న మెటీరియల్స్ కోసం సంప్ర॥ 96665 33737. [A-2488]

REAL ESTATE

PLOT FOR SALE
తిరుపతి,ఏర్పేడుIIT,IISER స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ, అడిడాస్ షూ కంపెనీ, సోమాని టైల్స్, సోలార్ ప్యానల్స్ కంపెనీలతో వేలాది ఉద్యోగ అవకాశాలు వస్తున్న నేషనల్ హైవేకి ఆనుకొని CC/BT రోడ్స్, ఎలక్ట్రిసిటీ,గేటెడ్ కమ్యూనిటీతో తుడ అప్రూవల్ ప్లాట్లు కలవు. 9848024768. [T-4156]

నెల్లూరు నగరంలో ప్రముఖ Real Estate Companyలో NUDA & RERA Approved Gated Community Layoutలో Premium Plots తక్కువ ధరలో అమ్మకానికి కలవు. Free Sight Visit సౌకర్యం కలదు. వివరాలకు సంప్రదించండి:9000731560, 9381881691. [NA-5608]

SERVICE

LINK DOCUMENTS MISSING
I, నల్ల నాజియా తస్లీం W/o బనగానపల్లి ఖాదర్ బాష, R/oF D.No. 25/154, మట్టి మసీదు వీధి, ప్రొద్దుటూరు టౌన్, YSRజిల్లా, A.P. డాక్యుమెంటు నెం.301/1984 గల ఒరిజినల్ Old లింక్ డాక్యుమెంట్లు పోయినవి. దొరికిన వారు తెలుపగలరు. 8328127175. [C-785986]

CHANGE OF NAME
I, SHAIK RAFIQ R/o22/12, K.H.M. Street, Proddatur, Kadapa Dist, A.P. Now I Chagne My Name as SHAIK RAFIK S/o SHAIK KHASIM SAB. [C-785987]

HEALTH CARE

ఉచిత OP చూడ బడును
వల్లూ హాస్పిటల్ 7 రోడ్ సర్కిల్ నందు గైనకాలజీ విభాగంలో ఉచిత సంతానోత్పత్తి OPశిబిరం 14-05-2023 to 20-05-2023 సంతానోత్పత్తి OP ఉచితంగా చూస్తారు 20% డిస్కౌంట్ తో అన్ని స్కాన్స్ ఇన్వెస్టిగేషన్ సర్వీస్ చేస్తారు. 9849040153. [C-784734]

WANTED
Teachers are required to teach primary Classes 1 to 5th and Incharge and higher Social and Science and Computer in Kadapa. 8328261180, 9705411651. [C-784818]

TWILLS MEN'S వెర్స్ షోరూం నందు పనిచేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు కావలెను (Male). ఆకర్షణీయమైన జీతం. కొర్రపాడు రోడ్డు, ప్రొద్దుటూరు. 9704114206. [C-785985]

Wanted For Our Kadapa Branch Therapist - 2 (F) Qual:10 th or Inter (pass or Fail) Pro/counselor - 1(F) Qual: Degree(B.com) /MBA Beautician (F) (experience person) 9848810444. [C-784740]

శ్రీదుర్గ షాపింగ్ మాల్ (హోమ్‌నీడ్స్) నందు పని చేయుటకు స్త్రీ, పురుషులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Q:10th, ఇంటర్, లోకల్ వారికి ప్రాధాన్యత. శివాలయం సర్కిల్, ప్రొద్దుటూరు.9550762304. [C-785988]

విజ్ఞాన్ స్కూల్ నందు ప్రీ ప్రైమరి, ప్రైమరి క్లాసులకు టీచర్స్ కావలెను. అడ్రస్సు: వల్లూరు మండలం, లేబాక గ్రామం, కడప. కమలాపురం హైవే రోడ్. Ph: 8074050033, 9704409197. [C-784813]

మదనపల్లెలోని ప్రముఖ డెంటల్ ల్యాబ్ నందు పనిచేయుటకు డెలివరి బాయ్ కావలెను. హైదరాబాద్‌లోని ఆఫీస్ నందు పనిచేయుటకు అకౌంటెంట్ కావలెను. అర్హత: 10th, ఇంటర్, Ph: 9440254560. [C-784812]

WANTED TEACHER'S for 6-10th, Math, Hindi, Eng, Sci, Soci, Pre Pri, Drivers, Aayas, Sal (10 K- 15 K), Kadapa High School, Proddatur. Cell: 9912047939, 9618280616. [C-1161003]

కడపలో మురళీ ఫర్నిషింగ్ షాపులో పని చేయుటకు లేడీస్ (జీ॥ 8000-15000), జెంట్స్ (జీ॥ 10000-15000) అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. సంప్ర॥ వై.వి.స్ట్రీట్(జె.ఎం.స్ట్రీట్). 9440956331 [C-784738]

వర్క్ ఫ్రమ్ హోం పెన్సిల్ ప్యాకింగ్ కవర్ ప్యాకింగ్ మెడికల్ బాక్స్ ప్యాకింగ్ మరియు డేటా ఎంట్రీ జాబ్స్. ఆకర్షణీయమైన జీతం. సంప్ర॥9113842077. [C-784733]

VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను.ఆయా,వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP. Dr. Q:5th-డిగ్రీ, 10-30వేలు జీతం. భో+రూం ఫ్రీ. Hyd. 7993583999 [HA-165]

ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం॥ 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-786314]

ప్రముఖ బ్యాంకు నందు పని చేయుటకు డిగ్రీ అర్హత కల CSO, క్లర్క్స్, క్యాషియర్, బ్యాంక్ ఆఫీసర్ అర్జెంటుగా కావలెను. (M/F) ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో సంప్రదించండి. 79971 18519. [NA-10560]

మా కంపెని నందు పని చేయుటకు 10th, Inter (P/F) అయి 25 సం.లోపు యువతీ యువకులు కావలెను. సంపాదన: నెలకు 12,000/- to 20,000/- + రూం ఫ్రీ. కడప - సెల్: 7989389001. [WA-6966]

ఫెయిల్ అయిన స్టూడెంట్స్‌కి, నిరుద్యోగులకు SBCO కంపెనీలో వివిధ గ్రేడులలో జాబ్స్ కలవు. వయస్సు 30 సం.లోపు, నో ఫీజు, ఫ్రీ రూం. ఆదాయం 10K - 25K వరకు. ✆ 9866243104. [T-1381]

బ్యాంక్స్‌లో పర్మినెంట్‌గా (Office work) ఖాళీలు : 210 Q: 10th-డిగ్రీ, కం॥ఆపరేటర్స్, క్లర్క్స్, అటెండర్స్, ఆఫీస్ అసిస్టెంట్స్, క్యాషియర్స్, PO's జీ॥ 24000/- Ph:7816010774 [H-781427]

హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం, జీ: 16K-18K విజయవాడ. ఫోన్: 9640528899, 9640648899 [HA-157]

నెల్లూరు జిల్లాలో ప్రముఖ రొయ్యల కంపెనీల నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. ఫ్రీ రూం, ఫ్రీ భోజనం & ఆకర్షణీయమైన జీతం. సెల్:77026 42657, 99634 61272. [NA-5610]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ కొరకు సంప్రదించండి
9705944423
9705907418
9010223797
9010072409